
# నీరు, పారిశుధ్యము మరియు పరిశుభ్రత కార్యక్రమం




తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లలో మెరుగైన, సురక్షితమైన నీరు మరియు పారిశుధ్యం కోసం ఆర్థిక సదుపాయాన్ని కల్పించడానికి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలకు అధికారం ఇవ్వడం.

## ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సంస్థ :

ఎ.పి. మాస్ జాతీయ స్థాయిలో స్వయం సహాయక సంఘాల / సంస్థల కోసం పనిచేస్తున్న ఒక రిసోర్స్ సంస్థ భారతదేశంలో సుస్థిర స్వయం సహాయక ఉద్యమం అనే లక్ష్య సాధన కోసం 2001 ఏర్పాటైంది. పటిష్టమైన సహకార విలువలు సూత్రాలు పునాదిగా ఏర్పడిన స్వయం సహాయక సంస్థలను బలోపేతం చేస్తూ, పూర్తిగా సభ్యుల ఆధీనంలో, సభ్యుల నియంత్రణలో పనిచేసే రీతిలో వాటిని తీర్చిదిద్దడం పైన ఎపి మాస్ ప్రధానంగా దృష్టి నిలుపుతుంది. దానికోసం సంస్థాగత రేటింగ్, సామర్థ్యాల పెంపుదల, జీవనోపాధులకు ప్రోత్సాహం, పనిశోధన, విధాన పరమైన అడ్వకసి వంటి కార్యక్రమాలు చేపబడుతుంది. ఈ క్రమంలో స్వయం సహాయక, పరస్పర ప్రయోజనం స్వీయ బాధ్యత వంటి విలువల మీద విశ్వాసం ఉన్న స్వయం సహాయక ప్రోత్సాహక సంస్థలు (SHPIs) స్వయం సహాయక బృందాలు (SHGs) వాటి సమాఖ్యలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (FPOs), సహాయక సంఘాలు, గ్రామస్థాయి, పట్టణ స్థాయిలలో పనిచేసే ఇతర ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, ప్రయివేటురంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాలతో కలిసి పనిచేస్తుంది. కుటుంబాలలోని నీరు మరియు పారిశుధ్యం స్థితి గతులను మెరుగు పరచడంలో ఆర్థిక అడ్డంకులను తొలగించి, సురక్షితమైన నీరు మరియు పారిశుధ్యం పొందడం కోసం వాష్ రుణాలను అందేలా చూడడంలో స్వయం సహాయక సంఘాల వేదికలు ఎంతో సమర్థవంతంగా పనిచేస్తాయి కాబట్టి ఎ.పి.మాస్, వాటర్.ఆర్గ్ సంస్థతో కలిసి అవగాహన పెంపొందించే కార్యక్రమం కోసం నీరు, పారిశుధ్యం మరియు పరిశుభ్రత(వాష్) ను అమలు చేస్తుంది.

**కార్యక్రమ లక్ష్యాలు :** సమాజంలో సురక్షితమైన నీరు మరియు పారిశుధ్యంపై అవగాహన పెంచడం.

ప్రజల మధ్య అర్థిక అడ్డంకులను తొలగించి, సురక్షితమైన నీరు మరియు పారిశుధ్యం పొందడం కోసం వాష్ రుణాలను అందించేలా చూడడం.

**పనిచేసే ప్రాంతాలు :** తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్.

**నీరు మరియు పారిశుధ్య రుణాలు :**

★ సురక్షితమైన నీరు మరియు పారిశుధ్యానికి ప్రధాన అవరోధాలలో ఆర్థిక వనరులు ఒకటి.

★ అందువల్ల ఈ అవరోధాన్ని పరిష్కరించడానికి నీరు మరియు పారిశుధ్య రుణాలను అందేలా చేయడం.

★ ఇంటియొక్క నీటి వసతులను మరియు మరుగుదొడ్డి సమస్యల పరిష్కారం కోసం ఆర్థిక వనరులను సమకూర్చడానికి మరియు నిపుణుల సేవలు అందించడానికి వాటర్ క్రెడిట్ చిన్న, సరసమైన, సులభంగా తిరిగి చెల్లించగల రుణాలను పొందేలా చేస్తుంది.

**ప్రాజెక్టు వివరాలు :**

| | |
|---|---|
| ప్రాజెక్టు కాలం | జూలై 20 నుండి జూన్ 22 వరకు |
| వాష్ రుణాల సంఖ్య | 20,000 |

**సహకారం మరియు భాగస్వామ్యం :**

➢ మెప్మా – MEPMA (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్)

➢ సెర్ఫ్ – SERP (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్)

➢ స్త్రీ నిధి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్)

➢ బ్యాంకులు మరియు స్థానిక సంస్థలు

➢ రూరల్ డెవలప్మెంట్ ట్రస్టు – RDT (అనంతపురం)

➢ శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం – SPMS (తిరుపతి)

**ఋణం అందించే ప్రక్రియ:**

➢ శిక్షణ పొందిన వాష్ CRP ల ద్వారా అవసరాన్ని తెలియపర్చడం


➢ ఆసక్తిగల గృహాల జాబితా తయారు చేయడం



➢ రుణాలను అంచనా వేయడం

➢ ఆర్థిక రుణ సంస్థలతో అనుసంధానం.

➢ చిన్న, సరసమైన, సులభంగా తిరిగి చెల్లించగల రుణాలను, ఆర్థిక రుణ సంస్థల ద్వారా అందించడం.

➢ వాష్ సిఆర్పిల ద్వారా రుణ వినియోగాన్ని పర్యవేక్షించడం.

## నీరు మరియు పారిశుధ్య రుణాలు:

- హౌస్ వాటర్ కనెక్షన్ / పైప్డ్ వాటర్ / వాటర్ స్టోరేజ్
- బోరుబావి లేదా హాండ్ పంప్
- రూఫ్ టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీరు నిల్వచేయడం)
- నీటి నాణ్యత మెరుగు పర్చుట (వాటర్ ఫిల్టర్లు)
- కొత్త మరుగు దొడ్డి ( సెప్టిక్ / పిట్ )
- మరుగుదొడ్డి అభివృద్ధికి రుణం
- ప్రత్యేక అవసరాల వ్యక్తులకు మరుగుదొడ్లు
- నీరు మరియు పారిశుధ్యం కలిపి (కాంబో)
- http://apmas.in/mis/wash/index.php ఈ వెబ్ పేజీలో రిజిస్టర్ అయి లోన్ వివరాలు నమోదు చేయాలి.


**మరిన్ని వివరాలకు సంప్రదించండి :**

**మహిళా అభివృద్ధి సొసైటీ**

హెచ్.ఇ.జి. 11 & 12, హుడా కాలనీ, తానేషానగర్,
మణికొండ, హైదరాబాద్ – 500089
తెలంగాణ : 9908324281
ఆంధ్రప్రదేశ్ : 8374795813
www.apmas.org, info@apmas.org